## క్లుప్తంగా

### 7న ఉగాది కవి సమ్మేళనం

**తిరుపతి కల్చరల్:** శ్రీక్రోధినామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 7వ తేదీన సాయంత్రం 4.15 గంటలకు ఎంఆర్ పల్లిలోని యూత్ హాస్టల్లో ఉగాది కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు తిరుపతి జిల్లా రచయితల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాకం నాగరాజు, మన్నవ గంగాధరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరునాయపాటి రాజగోపాల్, విశిష్ట అతిథిగా డాక్టర్ వి.కృష్ణవేణి, కవితా విశ్లేషకుడిగా శతావధాని ఆముదాల మురళి హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కవితా పఠనం, కవితా విశ్లేషణతోపాటు అతిథుల ప్రసంగం, హాజరైన కవులను సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ ఉగాది కవి సమ్మేళనంలో కవులు, భాషాభిమానులు, సాహితీ వేత్తలు పాల్గొనాలని వారు కోరారు.

### ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

- ఆర్డీవో కార్యాలయంలో రాజకీయ పార్టీ నేతల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి

**తిరుపతి అర్బన్:** సార్వత్రిక ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని చంద్రగిరి ఈఆర్వో, తిరుపతి ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి వెల్లడించారు. మంగళవారం తిరుపతి ఆర్డీఓ కార్యాలయంలో ఆయన రాజకీయ పార్టీ నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాలను అంతా పాటించాలని స్పష్టం చేశారు.

### స్మార్ట్ సిటీ పనుల పురోగతిపై సమీక్ష

**తిరుపతి తుడా:** తిరుపతి స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అదితిసింగ్ సమీక్షించారు. కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం స్మార్ట్ సిటీ అధికారులు, ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ సమావేశమయ్యారు. ఆమె అధికారులతో మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవన పనులు చాలా నెమ్మదిగా నడుస్తున్నాయని, పనులు వేగవంతం చేయాలని సూచించారు. మల్టీ లెవల్ కార్ పార్కింగ్ పనులు, ఇతర పనుల స్థితిగతులపై చర్చించి పనుల వేగవంతానికి కాంట్రాక్టర్లు పని చేయాలని, నిర్మాణాల పనులపై అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డీఈఈ విజయకుమార్‌రెడ్డి, ఏఐకాం సంస్థ ప్రతినిధి బాలాజీ పాల్గొన్నారు.

### మృతురాలికి నివాళి

**భాకరాపేట:** ఎర్రావారిపాళెం మండలం మాజీ సింగిల్‌విండో చైర్మన్ బోడే నాగిరెడ్డి సతీమణి బోడే సులోచన ఆకస్మికంగా మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మంగళవారం ఉదయం బోడేవాండ్లపల్లెలోని ఆమె నివాసం వద్ద పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిరుపతి సురక్ష ఆసుపత్రి యజమానులైన డాక్టర్ హేమకుమార్‌రెడ్డి, డాక్టర్ ప్రతాప్‌రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి ఆమె కుమారులు. వీరిని, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఊటూకూరి రెడ్డెమ్మ, జడ్పీటీసీ సభ్యులు కరుణాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చెంగల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్న అనంతరం ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డితో టీడీపీ మాజీ కౌన్సిలర్ లలితమ్మ తదితరులు



# అభినయ్‌తోనే అభివృద్ధి

- అభినయ్ చొరవతో మారిన తిరునగరి రూపురేఖలు
- వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ మాజీ కౌన్సిలర్ లలితమ్మ
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే భూమన

**తిరుపతి మంగళం:** అభివృద్ధే అభిమతంగా తిరుపతి రూపురేఖలు మార్చి నగర ప్రజల్లో ఆకాశమంత అభిమానాన్ని వైఎస్సార్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి సంపాదించుకున్నారని టీడీపీ మాజీ కౌన్సిలర్ లలితమ్మ కొనియాడారు. భూమన అభినయ్‌రెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై మంగళవారం తిరుపతి పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసంలో కార్పొరేటర్ నరేంద్ర, కో–ఆప్షన్ సభ్యుడు ఎస్‌కే ఇమామ్ ఆధ్వర్యంలో లలితమ్మ తన అనుచరులతో వైఎస్సార్ సీపీలో చేరారు. ఆమెకు టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉంటూ ఆ పార్టీకి ఎనలేని సేవలందించానని లలితమ్మ తెలిపారు. టీడీపీలో ఎంతకాలం పనిచేసినా ప్రజలకు చిన్నపాటి మేలు చేయలేమని, తిరుపతిలో అంగుళం అభివృద్ధి కూడా జరగలేదన్నారు. చంద్రబాబు ప్రజలను మోసగించడం తప్ప ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచన ఎప్పుడు లేదన్నారు. అలాంటి పార్టీలోఉంటే విలువ ఉండదన్నారు. అతి చిన్నవయసులోనే తిరుపతిలో అభినయ్‌రెడ్డి చేసిన అభివృద్ధి చరిత్రలో నిలిచిపోయేలా ఉందని, అలాంటి నాయకుడి వెంట నడిచి గెలుపునకు కృషి చేస్తానని లలితమ్మ చెప్పారు. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, తిరుపతిలో అభినయ్ చేసిన అభివృద్ధికి తిరుపతి నగర ప్రజలు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. టీడీపీ, జనసేన పార్టీల ముఖ్య నాయకులంతా వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తిరుపతి మునిరామిరెడ్డి, కో–ఆప్షన్ సభ్యురాలు రుద్రరాజు శ్రీదేవి పాల్గొన్నారు.

### టేక్ హోమ్ రేషన్ ఇవ్వాల్సిందే..

**తిరుపతి అర్బన్:** గర్భిణీలు, బాలింతలకు క్రమం తప్పకుండా టేక్ హోమ్ రేషన్ ఇవ్వాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి జయలక్ష్మి తెలిపారు. మంగళవారం తన చాంబర్ నుంచి ఆమె మాట్లాడుతూ ప్రతి నెల మొదటి వారంలో వంద శాతం టేక్ హోమ్ రేషన్ పంపిణీ చేయాలని వెల్లడించారు. జిల్లాలో 12,750 మంది గర్భిణీలు, 11,509 బాలింతలు, 1,13,202 మంది చిన్న పిల్లలు(0–6ఏళ్లు) ఉన్నారని చెప్పారు. 2492 అంగన్‌వాడీ సెంటర్లలో 2090 అంగన్‌వాడీ టీచర్లు, 348 మినీ అంగన్‌వాడీ టీచర్లు, 2066 మంది హెల్పర్లు పని చేస్తున్నారని వివరించారు. ప్రతి నెలా 15 రోజులకు ఒకసారి పంపిణీ చేస్తున్న టేక్ హోం రేషన్‌కు సంబంధించి మొదటి వారం, మూడో వారంలో వంద శాతం అందజేయాలని తెలియజేశారు. అంతేకాకుండా పంపిణీకి సంబంధించి ఆయా సీడీపీవోలు, అంగన్‌వాడీ టీచర్లు టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

### ప్రజా సంక్షేమమే జగనన్న అజెండా

**రామచంద్రాపురం:** ప్రజా సంక్షేమమే జగనన్న అజెండా అని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి అన్నారు. మంగళవారం రామాపురం ఏఏడబ్ల్యూ, రామాపురం హరిజనవాడ, కన్నెవారిపండ్లు, ఆర్సీపురం ఎస్టీకాలనీలో మీతోనే మీ మోహిత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఢిల్లీరాణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, వార్డు మెంబర్లు సుబ్రమణ్యంరెడ్డి, బాబురెడ్డి, వెంకటేశులురెడ్డి, చంద్రమోహన్, సంపూర్ణమ్మ, సెల్వకుమార్, ఎస్సీసెల్ మండల ప్రెసిడెంట్ వెంకటేష్, ఎస్సీసెల్ మండల వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, కవిత, భానుకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

### దఫేదార్‌కు సీజేఐ ఆత్మీయ పలకరింపు



ఎంత ఎదిగినా ఒదిగి ఉండడం ఉత్తముల నైజం. సీజేఐ జస్టిస్ డాక్టర్ ధనుంజయ యశ్వంత్ చంద్రచూడ్ తండ్రి సీజేఐ హోదాలో జస్టిస్ వైవీ చంద్రచూడ్ గతంలో అనేక సార్లు తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చేవారు. అయనకు దఫేదార్ దొరైరాజ్ ప్రొటోకాల్ విధులకు హాజరయ్యేవారు. దీంతో ప్రస్తుత సీజేఐకు దఫేదార్ దొరైరాజ్‌తో సుదీర్ఘ పరిచయం ఉంది. మంగళవారం సీజేఐ తిరుపతికి వచ్చిన సందర్భంగా ప్రొటోకాల్ విధుల్లో ఉన్న ధఫేదార్ దొరైరాజ్‌ను ఆప్యాయంగా పలకరించారు. కుటుంబ సభ్యుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వీరి మధ్య సుమారు 5 నిమిషాలపాటు జరిగిన ముచ్చట్లపై రాష్ట్ర హైకోర్టు జడ్జీలు, జిల్లా జడ్జీలు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సామాన్యుడైన ఓ చిరుద్యోగిపై సీజేఐ చూపిన ఆప్యాయతను సాక్షి కెమెరా బంధించింది. – సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

### ఆరణికి మా ఇల్లు ఇప్పుడు కనబడిందా?

- రెండు రోజుల్లో పవన్‌ను కలుస్తా..
- తిరుపతి జనసేన ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్

**తిరుపతి(అలిపిరి):** తిరుపతిలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలందరినీ కలుపుకొని వెళ్తేనే గెలుపు సాధ్యమని... జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి కిరణ్ రాయల్ అన్నారు. మంగళవారం ఆయన తిరుపతిలో మీడియాతో మాట్లాడారు. ఆరణి శ్రీనివాసులు ఎవరి ట్రాప్‌లో పడి అందరినీ కలవలేదని ప్రశ్నించారు. అభ్యర్థిగా ప్రకటించి పదిరోజులైందని, ఇప్పుడు తన ఇల్లు కనిపించిందా అని ప్రశ్నించారు. తిరుపతిలో ఇప్పటివరకు పని చేసిన నాయకులు, జనసైనికులు, కేడర్ లేకుండా గెలవడం కష్టమని స్పష్టం చేశారు. తాను రూ.2 కోట్లు డిమాండు చేసినట్లు ఆరణి శ్రీనివాసులు పేపర్లలో రాయించడం మంచి పద్ధతి కాదన్నారు. రూ.10 కోట్లో.. రూ.15 కోట్లో డిమాండు చేసినట్లు రాయిస్తే బాగుండేదని... రూ.2 కోట్లకు పడిపోయే వ్యక్తి కిరణ్‌రాయల్ కాదన్నారు. రెండు రోజుల్లో పవన్ కల్యాణ్‌ను కలుస్తున్నానని.. ఆయన భరోసా ఇస్తేనే జనసేన కోసం పని చేస్తానని తెలిపారు.

## జీవితాంతం రుణపడి ఉంటాం



టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న తిరుమల దుకాణాల లీజుదారులు

- భూమనను గజమాలతో సత్కరించిన తిరుమల టెండర్ షాపు లీజుదారులు

**తిరుపతి మంగళం:** తిరుమల టెండర్ షాపుల లీజును మరో మూడేళ్లు పొడిగిస్తూ టీటీడీ పాలకమండలి సమావేశంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి తీసుకున్న నిర్ణయానికి జీవితాంతం ఆయన కుటుంబానికి రుణపడి ఉంటామని లీజుదారులు సంతోషం వ్యక్తం చేశారు. తిరుపతి పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం భూమన కరుణాకరరెడ్డిని లీజుదారులు మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సత్కరించారు. తిరుమల టెండర్ షాపుల లీజు ముగియడంతో లీజు గడువును పొడిగించాలని అడగ్గానే పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని లీజుదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రెండో సారి టీటీడీ చైర్మన్‌గా భూమన కరుణాకరరెడ్డి బాధ్యతలు చేపట్టాక పాలకమండలి సమావేశాల్లో చారిత్రక నిర్ణయాలు తీసుకుని తిరుమలలో పనిచేస్తున్న వేలమంది కుటుంబాల్లో వెలుగులు నింపారని కొనియాడారు.

## జై జగన్.. ఇదే మన నినాదం

**చంద్రగిరి:** జై జగన్.. ఇదే మన నినాదం అంటూ తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సంక్షేమ సారథికే తిరిగి పట్టం కడతామని స్పష్టం చేశారు. మంగళవారం చంద్రగిరి మండలంలోని చంద్రగిరి, తొండవాడ డివిజనల్ పార్టీ కేడర్‌తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి విచ్చేసిన ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పాటించాల్సిన విషయాలను విశదీకరించారు. ఈ ఐదేళ్ల సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చంద్రగిరి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు మరోమారు గుర్తు చేయాలని వివరించారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలందరూ వైఎస్సార్ సీపీ వెంట ఉన్నారని తెలిపారు. సుపరిపాలన అందిస్తున్న సీఎం జగనన్న ప్రభుత్వానికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కరోనాతో నెలకొన్న ఆర్థిక కష్టాలను అధిగమించేలా పాలన సాగించారని కొనియాడారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మరోమారు కొలువుదీరనుందని ఆయన స్పష్టం చేశారు.

**చరిత్రలో నిలిచిపోయేలా..**

చరిత్రలో నిలిచిపోయేలా.. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. కరోనా కాలంలో ప్రజల ఇంటి గడపకు కష్టం దరి చేరకుండా ప్రాణాలు సైతం పణంగా పెట్టి అడ్డుగా నిలబడ్డారని గుర్తు చేశారు. సొంత నిధులను వెచ్చించి ప్రజలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు, పండ్లు, కోడి గుడ్లు తదితరాలను అందించి ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. తనపై ఎంతో విశ్వాసంతో ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి సేవకు సంకల్పించారని తెలియజేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రికార్డును బద్దలు కొట్టేలా మెజారిటీ ఉండాలని సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులను కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

## ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



రాజకీయ పార్టీ నేతలతో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి అదితి సింగ్

**తిరుపతి తుడా:** సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితిసింగ్ కోరారు. ఎన్నికల నియమ నిబంధనలను రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాటించాలని ఆమె సూచించారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశమయ్యారు. రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ మాట్లాడుతూ రాజకీయ సమావేశాలకు, ర్యాలీలకు వినియోగించే వాహనాలకు తప్పనిసరిగా అనుమతులు పొందాలన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, అదనపు రిటర్నింగ్ అధికారులు తిరుపతి అర్బన్ తహసీల్దారు వెంకట సూర్యనారాయణ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ చరణ్ తేజ్‌రెడ్డి, డీటీ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల దుకాణదారుడికి కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ మద్దిల గురుమూర్తి తదితరులు



# వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలు



వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



ప్రచారానికి విచ్చేసిన వైఎస్సార్ సీపీ నాయకులకు గుమ్మడికాయలతో దిష్టి తీస్తున్న మహిళలు



వైఎస్సార్ సీపీ జెండాలతో ప్రచారంలో పాల్గొన్న మహిళలు



తిరుపతి 38వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో మేము సైతం అంటూ పార్టీ జెండాలను ఎత్తుకుని ప్రచారం నిర్వహిస్తున్న మహిళా కార్పొరేటర్లు

## క్లుప్తంగా

### ప్రజా సంక్షేమమే జగనన్న అజెండా



గ్రామస్తులకు సంక్షేమ పథకాల కరపత్రం అందిస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

రామచంద్రాపురం: ప్రజా సంక్షేమమే జగనన్న అజెండా అని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి అన్నారు. మంగళవారం రామాపురం ఏఏడబ్ల్యూ, రామాపురం హరిజనవాడ, కన్నెవారిపండ్లు, ఆర్సీపురం ఎస్టీకాలనీలో మీతోనే మీ మోహిత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఢిల్లీ రాణి, వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, వార్డు మెంబర్లు సుబ్రమణ్యం రెడ్డి, బాబురెడ్డి, వెంకటేశులురెడ్డి, చంద్రమోహన్, సంపూర్ణమ్మ, సెల్వకుమార్, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ వెంకటేష్, ఎస్సీ సెల్ మండల వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, మండల మహిళా అధ్యక్షురాలు కవిత, నాయకులు భానుకుమార్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, చిరంజీవులురెడ్డి, అశోక్, పూర్ణ, సెల్వకుమారి, శేఖర్, రాజేష్ బాబు, సర్పంచి భారతి, బాబు యాదవ్, ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

### వైఎస్ఆర్ సీపీని గెలిపించుకుందాం...




మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలంటూ ప్రచారం చేస్తున్న చెవిరెడ్డి మంజుల

చంద్రగిరి: ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని చెవిరెడ్డి మంజుల కోరారు. సోమవారం చంద్రగిరి మండలం కల్‌రోడ్‌పల్లె పంచాయతీ మొరవపల్లి, కాలనీ, కొత్త ఇండ్లు, దానామూర్తిపల్లె, గ్రామాల్లో డివిజన్ పార్టీ అధ్యక్షుడు అగరాల దేవారెడ్డి ఆధ్వర్యంలో చెవిరెడ్డి మంజుల మోహిత్‌ను గెలిపిచాలంటూ మీ తోనే..మీ మోహిత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఆమె కోరారు. మోహిత్‌రెడ్డి ఎమ్మెల్యే అయితే మన గ్రామాలు ఇంకా ఎక్కువగా అభివృద్ధి చెందతాయని అన్నారు. గ్రామాలలో ఏ సమస్య వచ్చినా తమ సమస్యగా భావించి తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టే నాయకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అని ఆమె అన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, ఆర్‌ఓ ప్లాంట్లు, సమావేశ మందిరాలు, రచ్చబండలు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. ప్రతి గ్రామంలో ఆమెకు మహిళలు ఘన స్వాగతం పలికారు. రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వారి ఇంటికి చేర్చిన ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుందని చెవిరెడ్డి మంజుల తెలిపారు. మే 13వ తేదీ జరిగే పోలింగ్‌లో ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గడపలో చెవిరెడ్డి మంజుల చేస్తున్న అభ్యర్థనకు మహిళలు స్పందిస్తూ తప్పకుండా మోహిత్‌ను ఆశీర్వదిస్తామన్నారు. ఎన్నికల ప్రచారంలో మోహిత్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా చెవిరెడ్డి మంజుల వెంట ప్రతి ఇల్లు తిరుగుతూ కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వరలక్ష్మి, దీనదయాళ్‌నాయుడు, బాలాజీ, మోహన్ నాయుడు, పానేటి చెంగల్రాయులు, నాగభూషణం, అజయ్, హైమావతి, అమరావతి, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

- ఆర్డీవో కార్యాలయంలో రాజకీయ పార్టీ నేతల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి

తిరుపతి అర్బన్: సార్వత్రిక ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని చంద్రగిరి ఈఆర్‌వో, తిరుపతి ఆర్డీఓ నిషాంత్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం తిరుపతి ఆర్డీఓ కార్యాలయంలో ఆయన రాజకీయ పార్టీ నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాలను అంతా పాటించాలని స్పష్టం చేశారు.



సమావేశానికి హాజరైన చంద్రగిరి, తొండవాడ డివిజన్ వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు



సమావేశంలో మాట్లాడుతున్న తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

# జై జగన్.. ఇదే మన నినాదం

- సంక్షేమ సారథికే రాజ్యాధికారం
- సుపరిపాలనకు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధం
- పోలింగ్ కేంద్రాల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెల్లడి
- చంద్రగిరి మండల నేతల ఆత్మీయ సమావేశంలో దిశా నిర్దేశం

చంద్రగిరి: జై జగన్.. ఇదే మన నినాదం అంటూ తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) చైర్మన్, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సంక్షేమ సారథికే తిరిగి పట్టం కడతామని స్పష్టం చేశారు. మంగళవారం చంద్రగిరి మండలంలోని చంద్రగిరి, తొండవాడ డివిజనల్ పార్టీ కేడర్‌తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి విచ్చేసిన ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పాటించాల్సిన విషయాలను విశదీకరించారు. ఈ ఐదేళ్లు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చంద్రగిరి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు మరోమారు గుర్తు చేయాలని వివరించారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలందరూ వైఎస్ఆర్ సీపీ వెంట ఉన్నారని తెలిపారు. సుపరిపాలన అందిస్తున్న సీఎం జగనన్న ప్రభుత్వానికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కరోనాతో నెలకొన్న ఆర్థిక కష్టాలను అధిగమించేలా పాలన సాగించారని కొనియాడారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం మరోమారు కొలువుదీరనుందని ఆయన స్పష్టం చేశారు.

**చరిత్రలో నిలిచిపోయేలా..**

చరిత్రలో నిలిచిపోయేలా.. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. కరోనా కాలంలో ప్రజల ఇంటి గడపకు కష్టం దరి చేరకుండా ప్రాణాలు సైతం పణంగా పెట్టి అడ్డుగా నిలబడ్డారని గుర్తు చేశారు. సొంత నిధులను వెచ్చించి ప్రజలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు, పండ్లు, కోడి గుడ్లు తదితరాలను అందించి ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. తనపై ఎంతో విశ్వాసంతో ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి సేవకు సంకల్పించారని తెలియజేశారు. వైఎస్ఆర్ సీపీ శ్రేణులుగా మనమందరం కలసికట్టుగా పార్టీ విజయానికి కృషి చేద్దామని కోరారు. చంద్రగిరి విజయాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా అందించేందుకు సిద్ధమా అంటూ నినదించారు. అందుకు పార్టీ శ్రేణులు కూడా సిద్ధం అంటూ సభా ప్రాంగణం దద్దరిల్లేలా నినదించాయి. పోలింగ్ కేంద్రాల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వైఎస్ఆర్ సీపీ సానుభూతి ఓటు మిస్ కాకూడదని తెలియజేశారు. చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని.. 2019 ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రికార్డును బద్దలు కొట్టేలా మెజారిటీ ఉండాలని సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్‌రెడ్డి, ఏఎంసీ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, మస్తాన్, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, నాగరాజు, శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొత్తపాటి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మృతురాలికి నివాళి

భాకరాపేట: ఎర్రావారిపాళెం మండలం మాజీ సింగిల్‌విండో చైర్మన్ బోడే నాగిరెడ్డి సతీమణి బోడే సులోచన ఆకస్మికంగా మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మంగళవారం ఉదయం బోడేవాండ్లపల్లెలోని ఆమె నివాసం వద్ద పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిరుపతి సురక్ష ఆసుపత్రి యజమానులైన డాక్టర్ హేమకుమార్‌రెడ్డి, డాక్టర్ ప్రతాప్‌రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి ఆమె కుమారులు. వీరిని, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఊటూకూరి రెడ్డెమ్మ, జడ్పీటీసీ సభ్యులు కరుణాకర్‌రెడ్డి, వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చెంగల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బోడే సులోచన పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

### అన్నయ్యను ఆశీర్వదించండి



చిన్నగొట్టిగల్లులో పల్లెబాట కార్యక్రమంలో చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

భాకరాపేట: చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నయ్యను ఆశీర్వదించాలని ఆయన సోదరుడు చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం చిన్నగొట్టిగల్లులో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని ఆత్మీయంగా పలకరించారు. అలాగే చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ పల్లెబాటను కొనసాగించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గం ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావించే పెదనాన్న ఆశయాలను మోహిత్ అన్న తూచా తప్పకుండా కొనసాగిస్తారన్నారు. ఇప్పటికే తుడా చైర్మన్‌గా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులను చేపట్టి ప్రజలతో మమేకమయ్యారన్నారు. సంక్షేమ పథకాలు అమలులో కూడా ఎక్కడా కుల మత, వర్గ భేదాలు చూపకుండా అర్హతే ప్రామాణికంగా అమలు చేశామన్నారు. ప్రజా సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేసిన బాటలు ప్రతి ఒక్కరి జీవితానికి ఆర్థికంగా బాటలు వేశాయన్నారు. ప్రజల హృదయాల్లో నవరత్నాలు చెరగని ముద్ర వేసుకున్నట్లు తెలిపారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపిన నవరత్నాలు జగనన్న వస్తేనే కొనసాగిస్తారన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్న ప్రభుత్వాన్ని తిరిగి నిలబెడుదామని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖదీర్‌అహ్మద్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు అక్బర్, ఉమామహేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ మనోహర్, మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, ద్వారకనాథరెడ్డి, ఇర్షాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మోహిత్‌రెడ్డి గెలుపునకు
# 'మేమంతా సిద్ధం'



అందరివాడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలంటూ మహిళను అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

- చెవిరెడ్డి కుటుంబంతోనే చంద్రగిరి అభివృద్ధి
- గడప గడపలో చెవిరెడ్డి లక్ష్మికి అపూర్వ స్వాగతం

చంద్రగిరి(తిరుచానూరు): 'ఐదేళ్లుగా జగనన్న ప్రభుత్వం మాకు ఎంతో చేసింది.. పేదరికంతో మగ్గుతున్న మహిళలను ఆర్థికంగా బలపరిచారు.. పిల్లల చదువుల్లో కొత్త సంస్కరణలను తీసుకువచ్చారు.. ప్రభుత్వ బడులను కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దారు.. సంక్షేమ పథకాలతో కుటుంబం మొత్తం ఆనందంగా గడిపేలా నవరత్నాలను అమలు చేసి చూపించారు' అంటూ తిరుచానూరు పంచాయతీ యోగిమల్లవరం గ్రామస్తులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి విజయానికి తమ మద్దతు తెలిపారు. తిరుచానూరు పంచాయతీలో మంగళవారం సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి 'మీతోనే.. మీ మోహిత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామ దేవతలకు పూజ చేసిన ఆమె ఆ తర్వాత ప్రతి ఇంటికీ వెళ్లి మోహిత్‌ను ఆదరించాలని విన్నవించారు. చెవిరెడ్డి లక్ష్మి పర్యటనలో మోహిత్‌రెడ్డికి జనం నుంచి భారీగా మద్దతు లభించింది. జగనన్న పాలనలో తమకు జరిగిన మేలును గుర్తు చేసుకుంటూ చెవిరెడ్డి చేసిన సాయాన్ని మరువలేమని స్పష్టం చేశారు. చెవిరెడ్డి బిడ్డను తమ బిడ్డగా ఆదరించి ఆశీర్వదిస్తామని పలువురు మహిళలు మాట ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ ఎమ్మెల్యే చెవిరెడ్డి తమకు చేసి చూపించారని, ఆయన బిడ్డకు తిరుగులేని విజయం కట్టబెడతామంటూ స్థానిక ప్రజలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ప్రతి ఇంటికీ వచ్చిన చెవిరెడ్డి లక్ష్మికి స్థానిక మహిళలు అడుగడుగునా హారతులు పట్టి ఆత్మీయ స్వాగతం పలికారు. తొలుత చెవిరెడ్డి లక్ష్మి కొంత మంది గ్రామ పెద్దలతో విడివిడిగా మాట్లాడారు. తన బిడ్డను నిండు మనస్సుతో ఆదరించాలని, ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉండి ఆదుకుంటామని విజ్ఞప్తి చేయడంతో వారు సానుకూలంగా స్పందించారు.

**తిరుచానూరులో జనజాతర**

మీతోనే.. మీ మోహిత్ కార్యక్రమానికి తిరుచానూరు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. చేసిన మేలును గుర్తు చేసుకుంటూ ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనడంతో జనజాతరను తలపించింది. సర్పంచ్ రామచంద్రారెడ్డి సతీమణి మధు రెడ్డి, శ్రీపరాశరేశ్వర స్వామి ఆలయ చైర్మన్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వందల సంఖ్యలో మహిళలు జెండాలను చేతబట్టి అభివృద్ధికి పట్టం కట్టండంటూ నినాదాలు చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి గడిచిన ఐదేళ్లలో జరిగిని అభివృద్ధిని వివరించారు. చేసిన అభివృద్ధిని చెప్పుకుని ఓట్లు అడిగే ఏకైక నాయకుడు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఒక్కరేనని, అలాంటి నాయకుడి తనయుడును ఎమ్మెల్యేగా మనం గెలిపించుకుంటూ పేదల బతుకులు బాగుపడతాయని వారు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యశోద, శ్రీపరాశరేశ్వర స్వామివారి ఆలయ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ నరేష్‌రెడ్డి, శంకర్, మునీంద్ర, లోకేష్ రెడ్డి, వాసు, నాయక్, రాజేంద్ర, గుణ, విజయలక్ష్మి, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తిరుచానూరు పంచాయతీలో జనజాతర



వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి

# చెవిరెడ్డి చేసిన అభివృద్ధి మరువలేనిది

- అన్నయ్యను ఆదరించి ఆశీర్వదించి గెలిపించండి
- మీతోనే మీ మోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి



గజమాలతో హర్షిత్‌రెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

పాకాల: రాష్ట్ర ప్రజలకు సీఎం జగనన్న ప్రభుత్వం చేసిన మేలు, నియోజకవర్గంలో చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన అభివృద్ధి మరువలేనిది అని ఎమ్మెల్యే తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని మొగరాల పంచాయతీ పెద్దహరిజనవాడ, కొత్తరామాపురం, జంగాలపల్లి ఓసీ కాలనీ, జంగాలపల్లి బీసీ కాలనీ, జంగాలపల్లి దళితవాడ, కృష్ణాపురం, కృష్ణాపురం దళితవాడ, నేలదానిపల్లి, పచ్చిపాలపల్లి, పచ్చిపాలపల్లి దళితవాడ, గొల్లవానివంక గ్రామాల్లో మీతోనే మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు గజమాలలు వేసి, శాలువాలు కప్పి, బాణా సంచా పేల్చుతూ హర్షిత్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందజేసిందని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిందని గుర్తు చేశారు. చంద్రగిరి నియోజవర్గంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, కళ్లకు కట్టినట్లు స్పష్టంగా అభివృద్ధి కనిపిస్తోందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం హయాంలో మాత్రమే లంచాలకు తావు లేకుండా, సిఫార్సులు చేయించే అవసరం లేకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించారని కొనియాడారు. నవరత్నాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా ప్రజల సంక్షేమానికి మాత్రం ఎలాంటి లోటు రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సొంత నిధులతో పండగలకు కానుకలు, ముస్లింలకు రంజాన్ తోఫా, క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు అందించారని, నియోజకవర్గంలో జరిగే పెళ్లిళ్లకు పెళ్లి కానుకలు అందించారని పేర్కొన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని మెడికల్ క్యాంపులు నిర్వహించి 36 రకాల వైద్య పరీక్షలు చేయించారని, పలు రకాల వ్యాధుల బారిన పడిన వారికి ఇంటి వద్దకే వైద్యం అందేలా చర్యలు చేపట్టారని తెలిపారు. తుడా చైర్మన్‌గా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కోట్ల రూపాలయతో పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, బోర్లుకు నిధులను కేటాయించి సమస్యలను పరిష్కరించారని తెలిపారు. అభివృద్ధికి ఎక్కడ నిధులు అవసరమున్నా తుడా నిధులు కేటాయించి వెంటనే పనులు జరిగేలా చర్యలు చేపట్టారని తెలిపారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టించాని హర్షం వ్యక్తం చేశారు. అన్నయ్య మోహిత్‌రెడ్డి జీవితం ప్రజలతోనేనని, సమాజ సేవకే తన భవిష్యత్తు అంకితమని గుర్తు చేశారు. అభివృద్ధిని చూసి ఆదరించాలని, మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ప్రజలంతా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు చేసి జగనన్నను సీఎం చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే ఎన్ఆర్.జయదేవ్‌నాయుడు, ఎంపీపీ లోకనాథం, కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లివేడు విక్రమ్‌రెడ్డి, పొలిటికల్ ఇన్‌చార్జ్ పులికేశవమూర్తి, స్టేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, ఏఎంసీ చైర్మన్ లింగయ్య, డివిజన్ అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి, కపిలేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, రహీం, ఖాజా మస్తాన్, వినాయక, సర్పంచులు సునీత, యువరాజు, కళావతి, నాని, నర్సారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, హరినాయుడు, హసీన, తులసీరామ్, మహదేవ, ప్రతాప్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ మధు, ప్రసాద్, అయ్యప్ప, గోపి, రాజు, మల్లి, మునిరత్నంరెడ్డి, అన్నాబాబు, నాగూర్, రాజారెడ్డి, హేమంత్‌రెడ్డి, సురేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి